హైదరాబాద్ వార్త

## మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

**మహిళా సంరక్షణ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత**

**రాచకొండ నూతన కమిషనర్‌గా పదవీ భాద్యతలు స్వీకరించిన తరుణ్ జోషి**



నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: రాచకొండ నూతన కమీషనర్‌గా తరుణ్ జోషి నేరేడ్‌మెట్‌లోని సీపీ ఆఫీస్‌లో బుధవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచకొండలో పనిచేస్తున్న డీసీపీ, ఏసీపీ ఇతర అధికారులతో సీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటుమాని చెప్పారు. రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి అవాచంనీయా సంఘటనలు తలెత్తకుండా ప్రజల ధన, మాన, ప్రాణలను కాపాడేందుకు కృషి చేస్తామని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా,ప్రాణాపాయం కలిగించే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక చర్య లు తీసుకుంటామని చెప్పారు. సివిల్, ఏఆర్,బెటాలియన్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలను సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. షీటీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహణ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎల్‌బినగర్ డీసీఈప ప్రవీణ్ కుమార్, ఎస్‌బీ డీసీపీ కరుణాకర్, అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన సరస్వతి అమ్మవారి ఆలయం



చిక్కడపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: జగద్గురు శంకరాచార్య దక్షణామ్నాయ శ్రీశృంగేరి శారదా పఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య వర్యేత్యాది సకలబిరుదావళి విరాజిమానులు, అనంత విభూషిత భారతీ తీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీ స్వామివారి అనుగ్రహంతో శ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఆధీనంలో నిర్వహింపబడుతున్న ముషీరాబాద్‌లోని జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో పవిత్రమైన వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయం ధర్మాధికారి కళావిఎస్. జనార్ధన మూర్తి, సీఈవో, అడ్మినిస్ట్రేటర్ పద్మశ్రీ డాక్టర్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అమ్మవారి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి సన్నిదిలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆలయం ప్రాంగణంలో అక్షరాభ్యాసం చేయించారు. ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో రావడంతో ఆలయం కిటకిటలాడింది.



పాతబస్తీ గౌలిపురలోని సరస్వతీ విద్యా మందిరంలో బుధవారం వసంత పంచమి కార్యక్రమం పాల్గొన్న మహిళలు, చిన్నారులు



# ప్రజా ఆరోగ్యంతో చెలగాటం

## మినరల్ దందా! పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లు



**పత్తాలేని అధికార యంత్రాంగం..**
**ప్రజారోగ్యంతో ముడపడి ఉన్న నీళ్లవ్యాపారంపై తరుచూ తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు కాసులకు దాసోహమై ప్రజల ప్రాణాలనే ఫణంగా పెడుతున్నారు.అక్రమ దారిలో ప్లాంట్ల యాజమాన్యాలు ఎరవేసే డబ్బులకు కక్కుర్తిపడి అటువైపు చూడకుండానే అన్నీ సక్రమంగా ఉన్నాయంటూ చేతులు దులుపుకుంటుండటంతో ప్రజలు రోగాలపాలవుతున్నారు. ఇబ్బడిముబ్బడిగా అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన నీటిప్లాంట్లను తనిఖీ చేసి వాటి ఆట కట్టించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.**

**బోరు నీటినే ప్యూరిఫైడ్ చేసి విక్రయాలు**

**నాణ్యతలేమితో ప్రజారోగ్యంతో చలగాటం**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

హైదరాబాద్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: వేసవి వచ్చిందంటే చాలు నగరంలో మినరల్‌వాటర్ పేరుతో కోట్లలో వ్యాపారం జరుగుతోంది. అయితే మినరల్ వాటర్ పేరు చెప్పి అమ్మకాలు చేసే నీటిలో మినరల్స్ మాట దేవుడెరుగు కనీసం తాగడానికి పనికొచ్చేపరిస్థితి కూడా లేదని నిపుణులు చెబుతున్నారు.కేవలం బోరు నీటిని ప్యూరిఫయర్ల ద్వారా శుద్ధిచేసి విక్రయాలు జరుపుతున్నారు. ప్యూరిఫయర్ల ద్వారా నీటిలో ఉండే బ్యాక్టీరియా తొలిగిపోదని అధికారులు చెబుతున్నారు.అయినా వాటినే ఎంచక్కా అమ్మేస్తున్నారు. నగరంలో వివిధ రకాల పేర్లతో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్( దీనిని కొందరు తయారీ దారులు మినరల్ వాటర్ అంటున్నారు)ను విక్రయిస్తున్నారు. వీటిలో నాణ్యత లేకపోవడంతో డయేరియా, జాండీస్ వంటి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం పొంచిఉంది.వేసవి కాలంలో ఒక్క హైదరాబాద్ నగంలోనే రోజుకు దాదాపు 7కోట్ల నీటివ్యాపారం జరుగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. నగరశివారు ప్రాంతాలైన చర్లపల్లి,మల్లాపూర్,కూకట్‌పల్లి,కుత్బుల్లాపూర్,కాటేదాన్, రాజేంద్రనగర్,హాయత్‌నగర్,వనస్థలిపురం, మియాపూర్ తదితర ప్రాంతాల్లో రోజురోజుకూ వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇప్పటివరకు గ్రేటర్‌లో సుమారు 2వేలకు పైగా వాటర్‌ప్లాంట్‌లు కొనసాగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మినరల్ వాటర్ పేరుతో మార్కెట్లో లభించే నాణ్యత లేని బాటిల్‌వాటర్‌ను తాగడం వల్ల వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం అధికంగా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.కాలుష్యపు నీటితోనే అధికశాతం వ్యాధులు వస్తున్నాయని తెలుపుతున్నారు.పైకి స్వచ్ఛతతో ఉన్నట్లు కనిపించినా అందులో బాక్టీరీయా ఉంటున్నట్లు ఐపీఎం అధికారులు పరీక్షల్లో స్పష్టమవుతోంది. ఇటువంటి నీటిని తాగడం వల్ల ఎసిడిటీ సమస్యలు డయేరియా, జాండీస్ వంటివి వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధిక శాతం ప్లాంట్‌లు బోరునీటినే వినియోగిస్తున్న నేపథ్యంలో అందులో ఫ్లోరైడ్ పాళ్లకూడా కనిపిస్తుననట్లు తెలుపుతున్నారు. నిర్ణీత ప్రమాణాల కంటే ఫ్లోరైడ్ అధికంగా ఉన్నా ప్రమాదమే..లీటర్ నీటిలో 1మిల్లీ గ్రాము కంటే తక్కువగా ఉండాలి.కానీ ప్రస్తుతం మార్కెట్లో విక్రయించే నీటిలో ఇవేవీ ప్రమాణాలకు సరిపోయేంత ఉండటంలేదని అంటున్నారు.

**నాసీరకం డబ్బాలలతో సరఫరా..** బీఐఎస్ ప్రమాణాల ప్రకారం నీటిని నింపే డబ్బాలు, క్యాన్లు పాలిథిన్,పాలి వినైల్ క్లోరైడ్,పాలి ప్రొపిలిన్‌తో తయారైన వాటినే వినియోగించాలి. కానీ ధర ఎక్కువవుతుందనే కారణంతో నాసీరకం డబ్బాలలో నీటిని సరఫరా చేస్తున్నారు.ఈతరహా ప్లాస్టిక్ బాటిల్స్‌లో బ్యాక్టీరియా త్వరగా వృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని వైద్యులు తెలుపుతున్నారు. పునర్వినియోగించే ప్లాస్టిక్ డబ్బాలను బీపీపీ ఫ్రీ ప్లాస్టిక్‌తో తయారు చేయాలి. ఇవన్నీ తెలియని వినియోగదారులు నీటిపేరుతో అనారోగ్యాన్ని కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు.

**పాటించాల్సిన నిబంధనలు..** నిజంగా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలంటే తప్పని సరిగా బీఐఎస్‌నుండి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది.తయారు చేసే కంపెనీ చిరునామా ఏపద్దతిలో నీటిని శుద్ధిచేస్తున్నారన్న దానిని కచ్చితంగా ప్యాకింగ్‌పై ముద్రించాల్సి ఉంటుంది. నీటిని నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేయాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సుమారు 30లక్షల ఖర్చు అవుతుంది.కానీ కేవలం 3-4లక్షల ఖర్చుతోనే వీటిని ఏర్పాటు చేస్తున్నారు. బీఎస్‌ఐ లైసెన్స్‌గల వాటర్ ప్లాంట్‌లో అధికారులు నెలకు కనీసం రెండుసార్లైనా తనిఖీలు నిర్వహిచాలి. నీటిని శుద్ధి చేసే యంత్రాలు,విశాలమైన గదులు,ల్యాబ్ టెక్నీషియన్లు,మైక్రోబయాలజిస్ట్‌లను సమకూర్చుకోవాలి.

## వెనక్కి తగ్గేదేలే.. అవిశ్వాసంలో నెగ్గి చూపిస్తాం

- ధీమాగా చెబుతున్న క్యాంపులోని 16.మంది కార్పోరేటర్లు
- ఎమ్మెల్యే అండనే అవిశ్వాసంను గట్టెక్కిస్తుంది : మేయర్
- బండ్లగూడ కార్పోరేషన్‌లో పెరుగుతున్న ఉత్కంఠ
- బండ్లగూడలో రేపే అవిశ్వాసంపై సమావేశం



నార్సింగి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : ఎవరి హెచ్చరికలకు తలొగ్గేది లేదు... వెనక్కి తగ్గేదేలే... అవిశ్వాసంలో నెగ్గి చూపిస్తామని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ 16.మంది కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అవిశ్వాసానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉండడంతో కార్పొరేటర్లు తమ పంథంను నెగ్గించుకొని మేయర్‌ను "పీఠం" నుంచి దింపుతారా? ఎమ్మెల్యే అండ పుష్కలంగా ఉన్న మేయర్ మహేందర్‌గౌడ్ చక్రం తిప్పి మేయర్ పీఠంను నిలుపుకుంటాడా? అన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పుడు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో ఏ నలుగురు కలిసినా "అవిశ్వాసం" అంశంపైనే మాట్లాడుకుంటున్నారు. అన్ని పార్టీల రాజకీయ నాయకులు, వయోజనులు, యువకులు, ఉద్యోగులు ఆఖరికి కార్పోరేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది, కార్మికులు సైతం ఇదే విషయంపై చర్చించుకుంటున్నారు. మరో 24.గంటల సమయమే అవిశ్వాస ఘట్టంకు ఉండడంతో ఇక్కడ మేయర్ వర్గంలో, అక్కడ క్యాంపులోని కార్పొరేటర్ల వర్గంలో ఉత్కంఠ పెరుగుతుంది. మేమంతా కలిసి కట్టుగా ఉన్నామని, మమ్మల్ని ఎవరూ విడదీయలేరని, ఎవరు ఎన్ని రకాలుగా డబ్బుల ఎర వేసినా, హెచ్చరికలు జారీ చేసినా వెనక్కి తగ్గలేదని, ఏ లక్ష్యం కోసం నెల రోజులుగా క్యాంపులో ఉన్నామో దాన్ని చేరుకొని తీరుతామని స్పష్టం చేస్తున్నారు. కానీ మేయర్ వర్గం మాత్రం క్యాంపులోని కొంతమంది కార్పోరేటర్లు మా వాళ్లే ఉన్నారని, కావాలనే మేము క్యాంపులోకి పంపామని, బల నిరూపణ సమయంలో మాకే మద్దతుగా నిలుస్తారని,

మిగతా సిటీ 3వ పేజీలో

## గిరిజన బాలికపై 'లాంగ్ డ్రైవ్ కార్స్' దాష్టీకం

**జాబ్ మానేసినందుకు కిడ్నాప్, దాడి .. మేడిపల్లి పిఎస్ పరిధిలో ఘటన**



మేడిపల్లి పిఎస్ ముందు గిరిజన సంఘాల ఆందోళన

లాంగ్‌డ్రైవ్ కార్స్ యాజమాన్యం గిరిజన అమ్మాయిపై దాష్టికానికి దిగింది. తమసంస్థలో పనిచేసే సిబ్బందికి పనికి తగిన వేతనం సరిపోవడం లేదని జాబ్ మానేసిన వారిని లాంగ్‌డ్రైవ్ కార్ యాజమాన్యం కిడ్నాప్ చేసి భౌతిక దాడులకు పాల్పడ్డారు.

2లో

## బీసీల సంక్షేమానికి ఏఎల్ మల్లయ్య సేవలు మరువలేనివి

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



ఏఎల్ మల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: బీసీల సంక్షేమానికి, ప్రధానంగా గంగపుత్రుల అభివృద్ధికి స్వర్గీయ ఏఎల్ మల్లయ్య చేసిన సేవలు మరువలేవని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షునిగా, ఫిషరీస్ కోఆపరేటివ్ ఛైర్మన్‌గా, తెలంగాణ బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షునిగా పనిచేసిన ఏఎల్ మల్లయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా లోయర్‌ట్యాంక్ బండ్‌లోని బండమైసమ్మనగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ముఠా గోపాల్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ఏఎల్ మల్లయ్య ఏబీసీడీ వర్గీకరణ కోసం అహర్నిశలూ పాటుపడ్డారని గుర్తు చేశారు. ఏఎల్ మల్లయ్య ఆశయాల సాధనకై బీసీలంతా పాటుపడాలని, అదే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహ, బీసీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ భాగయ్య, సమితి అధ్యక్షులు ఎం.ఎస్.నరహరి, సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, ఉపాధ్యక్షులు శివరత్నం, ఆర్‌కే భగవాన్, బాలయ్య, ఓంప్రకాష్, చంద్ర ప్రకాష్, ఎర్రబోయిన మల్లేష్, మహిళాసంఘం నాయకులు స్వర్ణలత, సంగీత, మాధవిలత, సునీత, యువజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి మల్లయ్య, సుధాకర్ గంగపుత్ర, ఉపాధ్యక్షులు కట్టానర్సింగ్, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర ఉద్యోగ సంఘం అధ్యక్షులు లక్ష్మన్, ముఠా గణేష్, నాయకులు కోటేష్, రాంచందర్, నర్సింహులు తదితరులు పాల్గొని మల్లయ్య విగ్రహానికి నివాళులర్పించారు.

## వాడివేడిగా సాగిన కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశం



కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో బ్రిగేడియర్ సోమ శంకర్,సిఈఓ మధుకర్ నాయక్, మెంబర్ రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బోరు బావుల తవ్వకాలు, భూగర్భ జలాల వినియోగం, ప్రజాభిప్రాయాలు, వాటి అనుమతులపై చర్యలు తీసుకోవాలని, కంటోన్మెంట్ బోర్డులో పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణలపై 248, 320 నోటీస్‌ల జారీపై నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణతో మాటల యుద్ధంతో వాడి వేడిగా సాగింది. బోర్డు అధ్య క్షుడు, బ్రిగేడియర్ సోమశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎసిఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సిఈఓ అకాశ్ కుమార్ శర్మ, నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, డిప్యూటీ సిఈఓ విజయ్‌కుమార్ బాలన్ నా యర్‌ల సమక్షంలో పలు అంశాలపై కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి తీర్మాణం చేసింది. పరేడ్ గ్రౌండ్ సమీపంలోని సెయింట్ జాన్స్ బాప్టిస్ట్ చర్చి, సెంటనరీ, జిఎల్.ఆర్.మెంబర్ 700 గ్రేవ్ యార్డు శిథిలావస్థకు వచ్చింది. దానిని హెచ్‌ఎండిఏ అభివృద్ధిపర్చేందుకు రూ.2 కోట్ల రూపాయలు విడుదల చేసింది. గ్రేవ్ యార్డును అభివృద్ధిపర్చేందుకు తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపరింటెండెంట్లు ఎం. దేవేం దర్, రాజు కుమార్, ఇంజనీర్లు ఉమా శంకర్, దినేశ్‌లు పాల్గొన్నారు.

## మలక్‌పేటలో పట్టపగలు భారీ దోపిడి

- ద్విచక్రవాహనాలపై వచ్చి కత్తితో దాడి
- 12 లక్షల విలువగల
- 20 తులాల బంగారు ఆభరణాల చోరీ

2లో

## 16న రాష్ట్ర వ్యాప్తంగా 'రవాణా రంగం బంద్'



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బి.వెంకటేశం

సైఫాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటారు వాహనాల చట్టం-2019ను, హిట్ ఈ-రన్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు 'ఆటో, క్యాబ్, లారీ, డిసిఎంల బంద్' నిర్వహిస్తున్నామని తెలంగాణ మోటారు ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ జాయింట్ యాక్షన్ కమిటి తెలిపింది. ఈ మేరకు ఈ బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జెఎసి నాయకుడు బి.వెంకటేశం (ఎఐటియుసి) ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కారించాలని గత పది సంవత్సరాల నుంచి అలుపెరగని పోరాటాలను నిర్వహిస్తున్నామని ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, మహాలక్ష్మి పథకంలో నష్టపోయిన ఆటో డ్రైవర్లను అదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సి.హెచ్.జంగయ్య,ఉమర్‌ఖాన్, బిక్షపతియాదవ్, ఎస్.కె. లతీఫ్, మారయ్య, భాస్కర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిశ్రీయ అదరహో



ప్రపంచస్థాయిలో ఎన్నో అవార్డులు రివార్డులు సాధించిన ప్రముఖ భరతనాట్య నృత్యకారిణి గురువు శుభధనాంజయ్ శిష్యరికంలో సాయిశ్రీయా భారతీయ శాస్త్రీయ నృత్యాలపై అమితాశక్తి, అనురక్తితో తన మూడవ యేటనే నృత్యశిక్షణ ప్రారంభించి గురువు వద్ద భరతనాట్యంలోని మెళకులు సంపూర్ణంగా అభ్యసించి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో భరతనాట్య రంగప్రవేశం లోనే ముగ్ధమనోహారం రసరంజితంగా ఆహుతుల ప్రశంసలందుకొని అదరమహో అనిపించుకొంది.

(ప్రభాతవార్త - రవీంద్రభారతి)

## హెల్మెట్ ధరించండి.. సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోండి

**నార్సింగిలో ట్రాఫిక్ పోలీసుల భారీ ర్యాలీ**



నార్సింగిలో హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నార్సింగి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : ద్విచక్ర వాహన దారులంతా విధిగా హెల్మెట్ ధరించండి... సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోండని నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.కాంతారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వాహనదారులలో "హెల్మెట్ వాడకం"పై అవగాహన పెంచేందుకు నార్సింగి ట్రాఫిక్ పోలీసులు నార్సింగి పుర వీధులలో, ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపై హెల్మెట్లు ధరించి ద్విచక్రవాహనాలను నడిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి మాట్లాడుతూ వాహనదారులంతా విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మన భద్రత కోసం మనం ఏర్పాటు చేసుకున్న నిబంధనలు అందరం ఖచ్చితంగా పాటిండ్దామన్నారు. 18.ఏళ్ల లోపు చిన్నారులకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం చట్ట రిత్యా నేరమని, మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలు సంభవిస్తే వారి తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.

## బుక్‌ఫెయిర్‌లో రావిశ్రీవారి వేదికపై పుస్తకావిష్కరణలు



విద్యార్థుల నృత్యం, బుక్ ఫెయిర్‌ను సందర్శించిన ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి సుజాత పాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనలో భాగంగా రావిశ్రీహరి వేదికపై బుధవారం పలు పుస్తకావిష్కరణలు నిర్వహించారు. మొదటగా అమృత రాజు రచించిన పిలుపు పుస్తకాన్ని కేంద్ర సాహితీ అకాడమీ పురస్కార అవార్డ్ గ్రహీత, మెర్సి మార్గరేట్, కేంద్ర సాహితి యువ పురస్కార అవార్డ్ గ్రహీత డాక్టర పసునూరి రవీందర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా రవీందర్ మాట్లాడుతూ సున్నితమైన పదాలతో లోతైన భావాలను కవి ఈ పుస్తకంలో వ్యక్తం చేయటం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి మెర్సీ మార్గరేట్, వి.దిలీప్, బూరం అభినవ్ పాల్గొన్నారు.

**హృదయరాగం..** రచయిత, జర్నలిస్టు పగిడిపాల ఆంజనేయులు రచించిన హృదయ రాగం పుస్తకాన్ని సినీ దర్శకులు బి.నర్సింగ్ రావు ఆవిష్కరించారు. బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేత ఎస్.జీవన్‌కుమార్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ రియాజ్, తెలంగాణ పబ్లికేషన్స్ కోయా చంద్రమోహన్ పాల్గొన్నారు.

**బుక్‌ఫెయిర్‌ను సందర్శించిన ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి సుజాత పాల్..** ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి సుజాత పాల్ బుధవారం సాయంత్రం బుక్ ఫెయిర్‌ను సందర్శించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత విశాల మైన ప్రాంగణంలో లక్షలాది మందిని ఆకర్షించే విధం గా పుస్తక ప్రదర్శన నిర్వహించటం అభినందనీ యమని కొనియాడారు.

## మాతృభాషను రక్షించుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను రక్షించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వసంత పంచమి సందర్భంగా అంర్‌పేటలోని మహంకాళి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీష్‌పై మోజు ఉండాలి కానీ మాతృ భాషను చంపుకోకూడదని, తల్లి తండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు మాతృభాషను విధిగా నేర్పించాలని సూచించారు. మన దేశంలో ఇంకా నిరక్షరాస్యత నెలకొని ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సంస్థలతో ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా దేశంలో నిరక్షరాస్యతను పారద్రోలి అక్షరాస్యతను పెంచటానికి కృషి చేయాలని కోరారు.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఒక నూతన విద్యా విధానంను ప్రవేశపెట్టిం దని, అందులో ప్రాంతీయ భాషలకు కూడా ప్రాధాన్యత కల్పించటం జరిగిందని, ఎవరైనా తమ మాతృభాషలో చదువుకుని పరీక్షలు రాయవచ్చునని తెలిపారు.

# ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని : ఈటెల రాజేందర్



బోయిన్‌పల్లి ముత్యాలమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపనలో పూజలు చేస్తున్న ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ ముత్యాలమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విగ్రహ ప్రతిష్ఠ వేడుకల సందర్భంగా ద్వార పూజలు, మండప దేవతా పూజలు, గర్త సంస్కారం, రత్న దాతు న్యాసములు, యంత్ర ప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, బలిహారణం, పూర్ణ హుతి వంటి ప్రత్యేక పూజలు, మహంకాలి దేవాలయం, ప్రధాన అర్చకులు, యోగ కర్త, శ్రీ విద్యాపండితులు వేణు మాధవ వర్మ, సమక్షంలో పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ జంపన ప్రతాప్, ఆలయ అధ్యక్షులు దుర్గయ్య, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు బానుక నర్మధ మల్లికార్జున్, ప్రముఖ వ్యాపార వేత్త బి.వి.రెడ్డి, వి.ఆర్. ఆసుపత్రి ఎండి నందికిషోర్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి హరివర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పరశరామ్, బానుక మల్లికార్జున్, ఆలయ కమిటీ ప్రతినిధులు నాగేశ్, నర్సింగ్, కొమురయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో ప్రకృతి చికిత్స ప్రాధాన్యమైంది

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి**

నాంపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : భారతదేశంలో ఎన్నో వందల సంవత్సరాల క్రితం నుండి ప్రకృతి వైద్యం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొందని, ఆనాడు ఋషులు, మహర్షులు నుండి ఎంతోమంది ప్రకృతి చికిత్సనే అనుసరించారని, వందేళ్లక్రితమే దేశీయంగా మహాత్మాగాంధీ ప్రకృతి చికిత్స వైద్యవిధానాలు, పద్ధతులపై స్వయంగా చేసిన ప్రయోగాల ద్వారా సరైనవిగా రుజువయ్యాయని, వాటి తత్ఫలితాలు ప్రజలు నేడు అనుభవిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ వైద్య సుస్థిర, శాస్త్రీయమైనది, జ్ఞానంతో కూడుకున్నదని గాంధీజీ వ్రాసిన ప్రకృతి చికిత్స విధానం పుస్తకంలో విశదీకరించారన్నారు. ప్రకృతివైద్యం దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీజ్ఞాన ప్రతిష్టాన్ కార్యాలయంలో ప్రకృతి వైద్యచికిత్సా శిబిరం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా ప్రకృతి చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీగ్లోబల్ ఫ్యామిలీ కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, గాంధేయవాదులు సురేందర్, సుభాష్‌చంద్ర, ప్రకృతి వైద్యుడు హర్బెట్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికపై "లాంగ్ డ్రైవ్ కార్స్"దాష్టికం

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: లాంగ్‌డ్రైవ్ కార్స్ యాజమాన్యం గిరిజన అమ్మాయిపై దాష్టికానికి దిగింది. తమసంస్థలో పనిచేసే సిబ్బందికి పనికి తగిన వేతనం సరిపోవడం లేదని జాబ్ మానేసిన వారిని లాంగ్‌డ్రైవ్ కార్ యాజమాన్యం కిడ్నాప్ చేసి భౌతిక దాడులకు పాల్పడ్డారు. అంతేకాదు కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు వాపోయారు. ఇంత జరిగినా బాధితకలు న్యాయం చేయాల్సిన పోలీసులకు దాడులకు పాల్పడిన వారి పక్షాన నిలుస్తున్నారని బాధితుల పక్షాన మేడిపల్లి పోలీసులు స్టేషన్ ముందు గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి.

**బంధించి..విచక్షణ రహితంగా దాడి చేసి..** మేడిపల్లి పిఎస్ పరిధిలోని లాంగ్‌డ్రైవ్ కార్స్ పేరిట ఓవ్యక్తి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఇందులో బిజిలి రిషీత, వెంపాటి మధుమిత, డిసాయి తరుణ్, యోగి, సమీర్ ఓబేర్‌లు లాంగ్‌డ్రైవ్ కార్స్ లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. అయితే యాజమాన్యం పనిలో ఇబ్బందులు పెడుతుంటే అది నచ్చక అక్కడ జాబ్ మానేశారు. అయితే పనిమానేసి వీరు తమ కంపెనీ పక్షాన కాకుండా వేరేవారికి ప్రమోషన్స్ చేస్తున్నారని భావించిన యాజమాన్యం గత ఆదివారం నాడు మధ్యాహ్నం 3గంటల సమయంలో తమకు చెందిన గోడౌన్‌లోనే బంధించి ముగ్గురు మహిళలు, ఐదుగురు బౌన్సర్లతో కలిసి విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచారు. ఈవిషయంపై ఎక్కడైనా చెబితే మీపై బ్రోతల్, గంజాయి ,డ్రగ్స్ కేసు పెట్టి జైలుకు పంపిస్తామని భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో చేసేదేమిలేక బాధితులు తమకు తెలిసిన వారికి విషయం చెప్పి ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని మేడిపల్లి పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల పిర్యాదు చేశారు. బాధితుల పిర్యాదు మేరకు వెంటనే స్పందించని పోలీసులు యాజమాన్యం పక్షానే ఉండటంతో రంగంలోకి దిగిన గిరిజన సంఘాల నాయకులకు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. దీంతో స్పందించిన పోలీసులు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేశామని మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి మీడియాకు తెలిపారు.



మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయంలో కాలబైరవ స్వామి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేస్తున్న ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్, నోముల ప్రకాశ్ తదితరులు

## సుబ్రమణ్యా స్వామి ఆలయంలో కాలబైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం ప్రాంగణంలో కాలబైరవ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు బుధవారం భూమి పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్లు చొల్లేటి రమేశ్, నర్సింగ్‌రావ్‌లు పాల్గొన్నారు. మారేడ్‌పల్లి న్యూ క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్, ప్రముఖ వ్యాపార వేత్త గంగిశెట్టి సూర్యప్రకాశ్, విగ్రహ దాత ముంత సందీప్‌ల చేతుల మీదుగా భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు టీ.రాజేశర్మ, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, కార్పొరేటర్లను కలిసిన ఆల్విన్‌కాలనీ స్మశానవాటిక కమిటీ సభ్యులు



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ క్రిస్టిన్ గ్రేవియాడ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని, ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ గ్రేవియాడ్ ప్రెసిడెంట్ పి. ఇశ్రాయిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాజు, వైస్‌ప్రెసిడెంట్ ఎం.శామ్యూల్, జనరల్ సెక్రటరీ ఎం.సత్యరాజు, జాయింట్ సెక్రటరీ ఎం.పి. రాజు, ట్రెజరర్ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగభూషణం, దేవదాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయంలో పూజలు నిర్వహించిన కాలేరు



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న కమిటి సభ్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం అంబర్‌పేటలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మహంకాళి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం కమిటి సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులతోపాటు మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి డిపిరెడ్డి పాల్గొన్నారు.

## డివిజన్‌లలో పెండింగ్ పనులు పూర్తి చేయండి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః డివిజన్‌లలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించంతో పాటు నిలిచిపోయిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించాలని కార్పొరేటర్‌లు డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్‌లతో సమీక్షా సమావేశం జరిపారు. జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఈ కార్యాక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్‌లు మాట్లాడుతూ కొన్ని నెలలుగా అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత ఆయా డివిజన్‌ల కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో గోగీత డా. లక్ష్మణరేఖ గోపాలకృష్ణను ఘనంగా సత్కరిస్తున్న సుమన్, వెంకటరెడ్డి, రఘుశ్రీ, కవిత, రోజారమణి

## ఈదమ్మ ఎల్లమ్మ అమ్మవార్ల దేవాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్ మెజిస్టిక్ హిల్స్ దగ్గరలో గల శ్రీశ్రీశ్రీ ఈదమ్మ ఎల్లమ్మ అమ్మవార్ల దేవాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు గతంలో ఈ దేవాలయానికి ఆర్థిక సాయం అందిస్తానని హామి ఇచ్చి పూర్తిగా నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి అయిన దివంగతనేత వడ్డేపల్లి నర్సింగరావు జ్ఞాపకార్థం దేవాలయానికి ఆర్థిక సాయం అందించానని తెలిపారు.

## మానవతా దృక్పథంతో నిరుపేదలను ఆదుకోవాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవగా భావించి నిరుపేదలను అందరూ ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఐఎన్‌టియుసి క్యాబ్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందుల ఉపేందర్ విజ్ఞప్తి చేశారు. దేశంలో ఎంతో మంది అనాధులు తిండిలేక అల్లాడిపోతున్నారని, వారికి మన వంతు కర్తవ్యంగా సేవలు అందించాలని కోరారు. రథసప్తమిని పురస్కరించుకుని బుధవారం నాడిక్కడ కరుణాజ్యోతి అనాధశ్రమంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి క్యాబ్ విభాగం నాయకులు సైదానాయక్, ఇ.ప్రభా కర్, జానీ, యాదయ్య, అజయ్ ఉపేందర్‌ను అభినందించి, అశీస్సులు అందజేశారు.

## గ్రంథాలయ పుస్తకాలను వినియోగించుకోవాలి

**నగర అదనపు కలెక్టర్ పళని కదివరణ్**



గ్రంథాలయం ఆవరణలో సరస్వతి అమ్మవారి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ పళని కదివరణ్, కార్యదర్శి పద్మజ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: పోటీ పరీక్షలకు సన్నద్ధ మవుతున్న విద్యార్థులు సమయపాలన పాటించడంతో పాటు క్రమశిక్షణతో చదవడం, రాయడం వంటి నిత్యకృత్యం గా చేస్తే జీవితంలో విజయం సాధిస్తారని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్, నగర అదనపు కలెక్టర్(లోకల్‌బాడీ) పళని కదివరణ్ అన్నారు. బుధ వారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో వసంతి పంచమి సందర్భంగా ప్రాంగణంలో ఉన్న సరస్వతి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ ఉద్యోగ సంఘం నేతలు బొల్లం మహేందర్, గ్రేడ్-1 లైబ్రేరియన్ మదన్మోహన్, గ్రేడ్-2 లైబ్రేరియన్ రామ్మోహన్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, ముత్యం, మహేశ్వరి, ఉమ, అశోక్, సునీత, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన జావాన్ల త్యాగం చరిత్రలో గుర్తుండిపోతుంది

**జమ్ముకశ్మీర్ మాజీ డీజీపీ కె.రాజేంద్రకుమార్**




కోవొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న జమ్ముకశ్మీర్ మాజీ డీజీపీ కె.రాజేంద్రకుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జావాన్ల త్యాగం చరిత్రలో గుర్తుండి పోతుందని జమ్ముకశ్మీర్ మాజీ డీజీపీ కె.రాజేంద్ర కుమార్ అన్నారు. బుధవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోవొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రకుమార్ మాట్లాడుతూ పుల్వామా దాడిలో సైనికుల త్యాగం ప్రతి భారతీయుడిని బలమైన, సంపన్న దేశం కోసం పనిచేయడానికి ప్రేరేపిస్తుందని అన్నారు. పుల్వామా ఘటనలో ఈ రోజున కోల్పోయిన మన అమరవీరులను స్మరించుకోవడం మన ధర్మం అని, వారి అత్యున్నత త్యాగాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు శ్రీశైలం, వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వివేక్, బి.వెంకటస్వామిగౌడ్, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు వి.నాగభూషణం, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేటలో పట్టపగలు భారీ దోపిడి

మలక్‌పేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: పట్టపలగు ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి రెండు ద్విచక్రవాహనాలపై వచ్చి కత్తులతో బెదిరించి బంగారు ఆభరణాలను చోరీ చేసిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బుధవారం మధ్యాహ్నం సమయంలో పట్టపగలు ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి ద్విచక్ర వాహనాలపై వచ్చి మలక్‌పేట అక్బర్‌బాగ్ చౌరాస్తలో ఉన్న కిస్వ జ్యూయలర్స్ దుకాణంలోకి ప్రవేశించి బంగారు ఆభరణాలను దొంగిలించుకుని పారిపోయారు. ముందుగా ఒక వ్యక్తి దుకాణంలోకి ప్రవేశించి షాపులో కౌంటర్ వద్ద కూర్చున్న సజావుర్ రెహమాన్‌ను కొట్టి అతడిని కూర్చోబెట్టగా మరో వ్యక్తి లోపలికి రాగా, మూడవ వ్యక్తి కత్తితో దుకాణంలోకి ప్రవేశించి షాపులో ఒక్కడే ఉన్న సజావుర్ రెహమాన్‌పై కత్తితో దాడిచేయడంతో రెహమాన్ చెవి, మెడ, చేతులపై గాయాలయ్యాయి. వెంటనే ఇద్దరు వ్యక్తులు దుకాణంలో ఉన్న 12 లక్షల విలువగల 20 తులాల బంగారు ఆభరణాలను తీసుకుని అనంతరం ముగ్గురు కలిసి ద్విచక్రవాహనాలపై పారిపోయారు. సంఘటన గురించి పోలీసులకు సమాచారం అందించడంతో సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి జానకి, ఎసిపి శ్యాంసుందర్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డిలు సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. క్లూస్ టీం, సిసి కెమరాలు ఫుటేజీల ఆధారంగా పోలీసులు ముమ్మర దర్యాప్తు ప్రారంభించారు. ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేయడంతో గాయాలకు గురైన దుకాణం నిర్వాహకుడి కుమారుడు రెమహన్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పట్టపగలు బంగారు షాపులో చోరీ జరగడంతో ఈ సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనాన్ని సృష్టించింది. ఈ మేరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మోడీ నాయత్వం బలపరిచేందుకే బిజెపిలోకి

**పిఎల్ శ్రీనివాస్**

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకే భారతీయ జనతా పార్టీకిలోకి వెళ్తున్నట్లు బిఆర్‌ఎస్‌నేత పిఎల్ శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తను బిఆర్ఎస్ వీడి బిజెపిలోకి వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్‌ఎస్‌లో చేరిన అనంతరం పులిలాంటి నన్ను పిల్లిలా మార్చారని వాపోయారు. నేడు (గురువారం) మహబూబ్‌కాలేజీ క్యాంపస్‌లో నిర్వహించనున్న సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి సినియర్ నేత లక్ష్మణ్ సమక్షంలో తనతోపాటు తనకుమార్తె అలేఖ్య కూడా పార్టీలో చేరుతుందని పేర్కొన్నారు.

## మణికొండ మున్సిపల్ అభివృద్ధికి శ్రద్ధ వహిస్తా: కమిషనర్ ప్రదీప్ కుమార్



మణికొండ మున్సిపల్ నూతన కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు శుభాకాంలు తెలుపుతున్న మేనేజర్ రమేష్

నార్సింగి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ అభివృద్దికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని నూతన కమీషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఇన్నాళ్ల ఇక్కడ పని చేసిన ఫల్గుణ్ కుమార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ నుంచి మణికొండకు ప్రదీప్ కుమార్ వచ్చారు. బుధవారం కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించి, సిబ్బందితో ప్రత్యేక సమావేశం అయ్యారు. మున్సిపల్ మేనేజర్ రమేష్ తదితర సిబ్బంది కమీషనర్‌కు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది అందరిని కలుపుకొని మణి కొండ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

## సమాజంలోని ప్రతీ వ్యక్తికి విద్య అవసరం

చార్మినార్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : పాతబస్తీ గౌలిపురలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో బుధవారం వసంత పంచమి కార్యక్రమం జరిగింది. పాత నగరంలోని పలు ప్రాంతా లకు చెందిన 85 మంది చిన్నారులకు బ్రాహ్మణులు అక్షరాభ్యాసం చేశారు. పాఠశాలలకు చెందిన చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు సి.రూప్‌రాజ్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ వ్యక్తికి విద్య ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ తప్పకుండ చదవుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంజితతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : హైదర్‌గూడలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహం లభ్యమైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హైదర్‌గూడ ఈశ్వర్ థియేటర్ ఫిల్లర్ నెం 133 వద్ద గుర్తు తెలియని నలభై సంవత్సరాల వయస్సు గల ఓ వ్యక్తి మృత దేహం పడి ఉంది. సమాచారంఅందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో విద్యార్ధిని ఆత్మహత్య



ముషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: అనారోగ్య కారణంగా వత్తిడికి గురై, ఒక విద్యార్ధిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడ తాళ్లబస్తీలో నివసించే బీంరాజ్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. చిన్న కుమార్తె నిఖిత (17) నారాయణగూడలోని ఒక కళాశాలలో ఇంటర్ చదువుతూ ఉంది. గత ఆరు నెలలుగా నిఖిత అనారో గ్యంతో ఇబ్బంది పడుతూ ఉంది. ఈ క్రమంలో మంగళ వారం రాత్రి కుటుంబసభ్యులు బయటకు వెళ్లారు. కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగి వచ్చి తలుపు కొట్టగా నిఖిత ఎంతకూ తలుపుతీయలేదు. స్థానికుల సాయంతో తలుపు తీసి చూడగా నిఖిత కిటికీ ఊచకు ఉరి వేసుకుని ఉంది. ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



జియాగూడ డివిజన్ ఇమాంపురలో బొడ్రాయి నాబిశిల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం పాల్గొన్న స్థానిక భక్తులు

## దేశంలో కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుంది

**కాంగ్రెస్‌నేత సిప వేణుగోపాల స్వామి**



పాదయాత్ర చేస్తున్న వేణుగోపాలస్వామి తదితరులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర వల్ల కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని సికింద్రాబాద్ పార్లమెంట్ నేత, సిప వేణుగోపాలస్వామి అన్నారు. ఈమేరకు బుధవారం అమీర్‌పేట్ డివిజన్‌లోని బల్కంపేట్‌తోపాటు, పలు ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్రకు మద్దతుగా సికింద్రాబాద్ పార్లమెంట్ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తాము కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ అనే వర్కింగ్ ప్రొఫెషనల్స్‌తో కూడి వాలంటరీ సంస్థను ఏర్పాటు చేశామని ఈసంస్థ ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న డివిజన్లలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపనున్నామని తెలిపారు. ఈపాదయాత్రలో హర్ష,గౌరీ, రంగారెడ్డి పాల్గొన్నారు.

## శాంతిభద్రతల స్థాపనకు శక్తివంచన లేకుండా కృషి

**నార్సింగి ఎసిపి రమణాగౌడ్**



నార్సింగి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : శాంతి భద్రతల స్థాపనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నార్సింగి నూతన ఏసీపీ రమణాగౌడ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లు ఇక్కడ పని చేసిన లక్ష్మీనారాయణ రాజేంద్రనగర్‌కు బదిలీ అవగా, ఆయన స్థానంలో రమణాగౌడ్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఏసీపీ మాట్లాడుతూ పోలీసులు, ప్రజల సహకారంతో ఏ సమస్యనైనా పరిష్కరిం చగలమన్నారు. ప్రతీ పౌరుడు యూనిఫాం లేని పోలీసేనని తెలిపారు. మీ చుట్టు పక్కల సంఘ విద్రోహ సంఘటనలు జరిగినా, అపరిచిత వ్యక్తులు గాని, అనుమానాస్పద వస్తువులు గాని కనిపిస్తే వెంటనే 100.కు గాని స్థానిక పోలీసు స్టేషన్లకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. మన సమాజం శాంతియుతంగా ఉండేందుకు మనమంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 18న రుద్రమాదేవి నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్

**మెడల్స్ ఆవిష్కరించిన సినీ హీరో తల్వార్ సుమన్**



మెడల్స్ ఆవిష్కరిస్తున్న హీరోసుమన్, లక్ష్మీరాజ్యం, చిన్నశ్రీశైలం యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రుద్రమదేవి మేగా కప్ 4వ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ ఫిబ్రవరి 18న నిర్వహించనున్నట్లు అకాడమీ ఫౌండర్ లక్ష్మీ సామ్రాజ్యం తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటీలకు సంబంధించిన పతకాలను హీరో సుమన్‌తో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా లక్ష్మీసామ్రాజ్యం మాట్లాడుతూ 18న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగే ఈపోటీలకు 14రాష్ట్రాల నుంచి కరాటే క్రీడాకారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో హైదరా బాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన కోచ్‌లతోపాటు టోర్నమెంట్ ఛీఫ్ ఆర్గనైజర్ డా.రవి, కళ్యాణి, రీణా కాంగ్రెస్ నేత చిన్నశ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీర జవాన్ల చిత్రపటాలకు నివాళ్లు



అమరవీర జవాన్ల,చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లు ఆర్పిస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

బేగంబజార్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: భారత దేశంలోకి అక్రమంగా చొచ్చుకుని వచ్చిన ఉగ్రవాదులను కఠినంగా అణిచి వేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మరోసారి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ప్రజలను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్త కోరారు. ఫ్రిబవరి14వ తేదిన జమ్ము,కాశ్మీర్ పూల్వామాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీరజవాన్లు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలోబిజెపి నాయకులు గోవింద్‌రాఠి, శ్రీనివాస్‌గుప్త, రంజనీ శ్రీరామోజు, సునీల్‌అగర్వాల్, తరణ్‌జీత్‌సింగ్, ప్రాంజీజైన్, అభినవ్‌తివారి, నవీత్, రాజారాం, నరేష్‌తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో "విరో కె వీర్ ఇండియా" పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వీరో కె వీర్ ఇండియన్ పార్టీ పోటీ చేస్తుందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాజేశ్వర్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే తొలిసిసారిగా మాజీ సైనికులు కోసం వీరో కె వీర్ ఇండియన్ పార్టీ ని గుజరాత్‌లో స్థాపించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 2024 ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులేకుండా 543స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. తెలంగాణ నుంచి 17స్థానాల్లో పోటీ చేస్తున్నామని ఈసందర్భంగా 5పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. నిజామాబాద్ -రాజేశ్వర్, నల్గొండ -పెద్దమాను సైదులు, చేవెళ్ల పి.పెంటారెడ్డి, మల్కాజ్‌గిరి -పి.ఎస్.ఎన్ స్వామి, మహబూబ్‌నగర్ ఎంఆర్‌కె రెడ్డి లను ప్రకటించారు. త్వరలో పూర్తిస్థాయి జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు.

# ధైర్యంగా ముందుకు సాగండి

**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

అల్వాల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: లక్ష్యాలకు అనుగుణంగా ధైర్యంగా ముందుకు సాగిన నాడు విజయాలు సాధించడం సులభమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం లయోలా కళాశాల డిగ్రీ, పీజీ నెగోటియం 2K24 సెర్మనీని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. పోటీతత్వం ఉన్నత స్థాయిని చేరిన నేపథ్యంలో విద్యకు ఉన్న ప్రాధాన్యత అవగతం అవుతోందని విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆవిష్కరణలు పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. బహుళ జాతి సంస్థలులో మనుగడుకు విద్యతో పాటుగా ఆంగ్లంపై పట్టు తప్పనిసరన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థి దశ జీవితంలో కీలకమన్న విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిగ్రీ, పీజీ ప్రిన్సిపల్ డాక్టర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జోసఫ్ కుమార్, పొఫెసర్ లింబాద్రి, డీన్ డాక్టర్ రాచేల్ శాలిని ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# భోజగుట్ట వాసులకు పట్టాలివ్వాలి



కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం అందిస్తున్న బోజగుట్ట వాసులు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మెహిదీపట్నం బోజగుట్ట వాసులకు పట్టాలివ్వాలని కోరుతూ నాంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫెరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోజగుట్టలో 2వేలు కుటుంబాలు గత 35 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని, చాలీచాలని గుడిసెల్లో దుర్భర జీవితాలను గడుపుతున్నామని తెలిపారు. శ్రీరాంనగర్, శివాజీనగర్, వివేకానందనగర్‌లలో నివాసం ఉంటున్న మాకు కనీస మౌళిక సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో వెంకటస్వామి, నాగేశయ్య, శ్రీనివాసులు, క్రిష్ణయ్య, నాగప్ప, జంగయ్య, జైపాల్, ప్రసాద్, ఎల్లస్వామి, రవి, బాలస్వామి, శేఖర్, పకీరయ్య, సంగమేష్, నర్సింహ్మా, బషీర్, యాదగిరిలు ఉన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం ముత్యాలమ్మ తల్లి



అమ్మవారి పూజల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ దంపతులు

నిజాంపేట్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191 ఎన్‌టిఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యం లో బుధవారం నిర్వహిస్తున్న కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పోరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్‌టిఆర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ పూర్ణ, 191 ఎన్‌టిఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు కొండాబాబు, చారీ, రాజు, లక్ష్మణ్, సతీష్, దుర్గప్రసాద్, ఆనంద్, యువనాయకులు ఆనంద్‌రెడ్డి, 191 ఎన్‌టిఆర్ నగర్ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గన్నారు.

# బిజెపిని పటిష్టం చేయాలి : మల్క కొమురయ్య



మహేంద్రహిల్స్‌లో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మల్క కొమురయ్య తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బిజెపిని పటిష్టం చేసేందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచే యాలని ఢిల్లీ, పల్లవి విద్యా సంస్థల చైర్మన్, బిజెపి నేత మల్క కొమురయ్య తెలిపారు. బుధవారం మహేంద్రహిల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ బిజెపిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు

**రథంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు**

సైఫాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: రథసప్త మిని పురస్కరించుకుని ఈ నెల 16న శుక్రవారం టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని పలు స్కూల్స్ లో విద్యార్థులచే సూర్య నమస్కారం కార్యక్రమాలు జరుగుతాయని పరిషత్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి తెలిపారు. కర్మన్‌ఘట్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, ఇంజాపూర్ జిల్లా పరిషత్ గరల్స్ హైస్కూల్, వికరాబాద్‌లోని భారతీయ విద్యాని కేతన్ స్కూల్, కృష్ణానగర్ మౌలాలి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని విద్యార్థులచే సూర్య నమస్కా రాలు, ఆదిత్య హృదయ పారాయణం, సూర్యభగవానికి పూజా, ప్రసాద వితర జరుగుతుందన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజయలక్ష్మి

**టిటిడి దేవాలయం ఆధ్వర్యంలో రథసప్తమి..** రథసప్తమిని పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీ ఉదయం సూర్యోదయంతో లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి రథంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు జరుగుతుంది.

# విద్యార్థుల ప్రతిభ వెలికి తీస్తా

**ఇంపాక్ట్ ట్రైనర్ మేడిశెట్టి శ్రీనివాస్**



యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా కృషి చేస్తానని ఇంపాక్ట్ ట్రైనర్ మేడిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యం లోని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో 30 రోజుల ట్రైనింగ్ సెషన్స్ 136వ బ్యాచ్ విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీనివాస్‌కు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆదినారాయణరెడ్డి, కోర్ టీం సభ్యులు ప్రశంసా పత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవటం, నేర్చుకోవటం జరిగిందని, తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా, మానసిక వత్తిడికి లోను కాకుండా వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై అవగాహన కల్పించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ విజయానికి సహకారం అందించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ ఇన్‌చార్జి భాస్కరరావు, కిషోర్‌రెడ్డి, కోఆర్డినేటర్స్ రవీంద్ర, చక్రి, మెంటార్స్ నారగోని శ్రీనివాస్, పి.విజయలక్ష్మి, కే.శ్రీనివాస్, సత్యనారాయణ, కే.జె.సుదీప్తి, నరేందర్‌లకు ధన్యవాదములు తెలిపారు.



మాణికేశ్వరీనగర్ ప్రభుత్వ స్కూల్లో పవర్ బోర్ ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, అసెంబ్లీ కన్వీనగర్ నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, వీరన్న, రాముపర్మ, ఆకుల శ్రీనివాస్, కనకట్ల హరి, రాము వర్మ, నర్సింహ్మా, ఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు

# సిపిఆర్‌పై రాష్ట్రపతి నిలయంలో విద్యార్థులకు అవగాహన

అల్వాల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: అత్యవసర పరిస్థితిలో రోగికి సిపిఆర్ అందించే విధానంపై రాష్ట్రపతి నిలయంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాలు పంచుకున్నారు. అత్యవసర చికిత్స తో పాటుగా హార్ట్ ఎటాక్ సందర్భంగా రోగితో పాటుగా దగ్గర ఉన్న వ్యక్తులు చేయాల్సిన సపర్యలను వివరించారు. వీడియోలుతో పాటుగా మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. యూత్ రెడ్‌క్రాస్ స్టేట్ కన్వీనర్ రమేష్, ఇండియన్ రెడ్‌క్రాస్ స్టేట్ కోఆర్డినేటర్(సిపిఆర్), రాష్ట్రపతి నిలయం వ్యవహారాలు మేనేజర్ రజని ప్రియ తదితరులు పాల్గొన్నార

## డ్రైవర్ల సమ్మెను విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః లారీ, ఆటో, క్యాబ్ డ్రైవర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా సమ్మె జరుపుతున్నట్లు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఉమర్ ఖాన్ తెలిపారు. వాహనాలు నడిపే వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే హిట్ అండ్ రన్ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, అలాగే డ్రైవర్‌ల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెను విజయవంతం చేయడం కోసం డ్రైవర్‌లు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



వసంత పంచమి వేడుకలలో ఇంగ్లీష్ యూనియన్ పాఠశాల విద్యార్థులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ఇంగ్లీష్ యూనియన్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో సరస్వతీదేవి చిత్రపటం ఏర్పాటుచేసి, విద్యార్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాలలో అన్ని పండుగలను నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.స్వర్ణలత, ఉపాధ్యాయులు మాధవి, ప్రసన్న, మల్లేశం, విజయ్‌కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ కమ్యూనిటీ వ్యాపారుల అభివృద్దే లక్ష్యంగా ముందుకు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: గౌడ్స్ బిజినెస్ నెట్ వర్క్(బీజీఎన్) వెబ్ సైట్‌ను, యూట్యూబ్ ఛానల్‌ను ప్రముఖ సినీనటుడు సుమన్ ఆవిష్కరించారు. ఫిలింనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సుమన్ పాల్గొని ప్రసంగించారు. గౌడ కమ్యూనిటీ వ్యాపారుల అభివృద్దే లక్ష్యంగా ప్రపంచంలోనే తొలిసారి ఏర్పడిన బీజీఎన్ సభ్యులను అభినందించారు. ఒకరి కొకరు తోడ్పాటుతో వ్యాపార రంగంలో విజయం సాధిస్తున్న బీజీఎన్ ముమ్ముందు మరెన్నో శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుమన్‌కు బీజీఎన్ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీబీఎన్ ఫౌండర్ ప్రసిడెంట్ చీకటి ప్రభాకర్, ఈతముల్లు ప్రసాద్ గౌడ్, దేశిని గణేష్, స్వామి ముద్దం, ఈ రాజేందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అముల కొండ శ్రీనివాస్, ర్యాకల లక్ష్మినారాయణ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.



## గోవును రక్షించుకోవల్సిన బాధ్యత మనందరిదీ

**అఖిల భారత గోసేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బాలకృష్ణ**

ముషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ప్రపంచ గో ప్రేమికుల దినోత్సవ వేడుకలలో బుధవారం కవాడిగూడలోని గోశాలలో భారత గోసేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బాలకృష్ణ, సిద్ధిపేట గోశాల పీఠాధిపతి శ్రీ వీరధర్మజాస్వామి, గోరక్షణ సమితి మూడు రాష్ట్రాల ఇన్‌చార్జి ఆకుతోట రామారావు, అశోక్‌జైన్, సంజీవ్‌కుమార్‌గుప్తా, సిడి చౌహాన్, పరమేశ్వరి, యూన్సీ, శ్రీలక్ష్మి, గో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు



వెంకటేశ్వరనగర్‌లోని బిపిఎస్ ఒలింపియాడ్ స్కూల్‌లో సరస్వతీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : సకలవిద్యలు ప్రసాదించే సరస్వతి మాతను ప్రార్థించడం ఉత్తమ లక్షణాల పెంపుదలకు బాల్యం నుండే బీజంపడుతుందని బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాల చైర్మెన్ టివిఆర్. కోటిరెడ్డి అన్నారు. వసంతపంచమి ఉత్సవాలను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ బిపిఎస్ ఒలింపియాడ్ స్కూల్‌లో విద్యార్థులతో వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొన్నారు. విద్యార్థులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పూ జలలో పాల్గొని విద్యను ప్రసాదించాలని సరస్వతీమాతను ప్రార్థించారు. అనంతరం చిన్నారులు సరస్వతి అష్టోత్తరాలు, శ్లోకాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

నిజాంపేట్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : కెటిఆర్ కాలనీ పార్క్‌లో గ్రోబ్ మెషిన్ టూల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ధాత ఎల్‌జె నాయుడు సహకారంతో సుమారు 12 లక్షల రూపాయలతో నిర్మించబడిన కెఫ్‌ట్రియా, లేడీస్ వాష్‌రూమ్‌లను ఎన్ఎంసి, బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు దాతని అభినందించారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. అదేవిధంగా సుమారు 12.5లక్షల రూపాయలు పార్క్ అభివృద్ధి కోసం తన కంపెనీ తరపున సహకరిస్తానని ఎల్‌జె నాయుడు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎంసి, బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఎల్‌జె నాయుడు గ్రోబ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, కెకె చౌదరి, సిఈఓ నిపున్ నెట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 11వ డివిజన్ కార్పొరేటర్ రవికిరణ్, కెటిఆర్ కాలనీ అధ్యక్షులు రామకృష్ణ, సతీష్‌నాయుడు, వైజయంతి, వర్మ, నాగేశ్వరరావు, రామ్‌మోహన్, సుధాకర్ పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అరుల్‌రాజ్

# అబాకస్ పోటీల్లో విజేతలకు బహుమతుల అందజేత

సికింద్రాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: ఇందిరమ్మనగర్ డెయిరీ ఫాం రోడ్డులోని హైటెక్ మోడ్రన్ హైస్కూల్‌లో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో జోనల్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పలు పాఠశాలల నుండి దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన దాదాపు 30 మందికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ అరుల్ రాజ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యావ వ్యవస్థలో కూడా అత్భుతమైన మార్పులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యాక్రమంలో సికింద్రాబాద్ జోనల్ మేనేజర్ హరిప్రసాద్, హైదరాబాద్ జోనల్ మానేజర్ రాకేష్ రెడ్డిలతో పాటు విశ్వం టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ అందరి బాధ్యత : మేడ్చల్ డీటీఓ కిషన్

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి ప్రయాణాలను కొనసాగించాలని మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్ అన్నారు. బుధవారం రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఆర్‌టీఏ కార్యాలయంలో వాహనదారులకు రోడ్డు భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రూ డ్రైవింగ్ లైసెన్స్‌లను కలిగి ఉండాలని, మైనర్లకు వాహ నాలను ఇవ్వరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించి వాహనా లను నడిపించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెనక్కి తగ్గేదేలే.. అవిశ్వాసంలో నెగ్గి చూపిస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

అవిశ్వాసం వీగిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరి వ్యూహం వారికి ఉన్నా... ఎవరు తమ రాజకీయ చతురతను ప్రదర్శించి పైచేయి సాధిస్తారో మరి కొన్ని గంటల వ్యవధిలోనే తేలిపోనుంది. అవిశ్వాసంలో నెగ్గి, ఇన్నాళ్లు మాపై అసత్య ప్రచారం చేసిన నేతల అసలు రంగు బయట పెడ్తామని క్యాంపులోని కార్పోరేటర్లు పేర్కొంటున్నారు. కేవలం మేయర్ ఒంటెద్దు పోకడలు, కార్పోరేటర్ల సూచనలు పట్టించుకోకపోవడం, అవకాశం ఉన్న ప్రతీ చోట అవినీతికి పాల్పడడం వల్లనే, విధిలేని పరిస్థితిలో రాజ్యాంగం కల్పించిన అవకాశంను ఉపయోగించుకొని "అవిశ్వాసం"ను పెట్టడం జరిగిందన్నారు. అనేక మార్లు మేయర్ తీరుపై స్థానిక ఎమ్మెల్యే, మా రాజకీయ గురుకువైన ప్రకాశ్‌గౌడ్‌ను కలిసినా, మాకు సర్ది చెప్పి పంపారే తప్పా, మేయర్ తీరును మార్చలేదని కార్పోరేటర్లు పేర్కొన్నారు. మాకు ఎమ్మెల్యేపై వ్యతిరేక భావం లేదని, కేవలం మేయర్‌ను పదవి నుంచి దింపాలన్న కసే ఉందని, అందు వల్లనే అవిశ్వాసం ఆయుధంను వాడుకున్నామని స్పష్టం చేస్తున్నారు. నాలుగేళ్ల మేయర్ పీఠంపై ఉన్న మహేందర్‌గౌడ్ తనకుంటూ ఓ వర్గంను ఏర్పాటు చేసుకోకపోవడమే ఆయనకు ఇప్పుడు అవిశ్వాస గండం ఎదురైందని, రాజకీయంలో ఉన్న వారు ఎత్తుకు పై ఎత్తులు వేస్తేనే రాణిస్తారని, లేదంటే వెనుకబడిపోతారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**మేయర్ పీఠంపై కన్నేసిన మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ పీఠంపై కూర్చోవాలని గౌడ కులానికే చెందిన మరో కార్పోరేటర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ కన్నేశారు. మేయర్ మహేందర్‌గౌడ్‌పై కార్పోరేటర్లందరికి ఉన్న వ్యతిరేకతను క్యాచ్ చేసుకొని 16.మంది కార్పోరేటర్లతో గత నెల రోజుల నుంచి క్యాంపు రాజకీయాలను నడుపుతున్నాడు. ఈ కార్పోరేషన్‌లో మొత్తం 22.మంది కార్పోరేటర్లు ఉండగా ఒకరు మరణించారు. మిగిలిన 21.మందిలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ మూడు పార్టీలకు చెందిన 16.మంది కార్పోరేటర్లు మేయర్‌కు వ్యతిరేఖంగా ఉన్నారు. ఏ రకంగా చూసినా క్యాంపుకెళ్లిన కార్పోరేటర్లు ఈ అవిశ్వాసంలో నెగ్గడం ఖాయంగా కనిపిస్తుంది. ఎన్నాళ్లుగానో ఎదిరి చూస్తున్న మేయర్ పీఠం దక్కడం తథ్యమన్న భావనను లతా ప్రేమ్‌గౌడ్ వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే అండనే అవిశ్వాసంను గట్టెక్కిస్తుంది : మహేందర్‌గౌడ్**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆశీర్వాదంతోనే రెండు దశాబ్దాలుగా రాజకీయంలో రాణిస్తున్నానని, ఆయన చొరవతోనే ఈ మేయర్ పీఠం నాకు దక్కిందని, ఇప్పుడు ఈ అవిశ్వాస గండం నుంచి కూడా ఆయనే తప్పిస్తారని మేయర్ మహేందర్‌గౌడ్ అభిప్రాయపడుతున్నారు. కార్పోరేషన్‌లో అభివృద్ధిపై ఏ నిర్ణయం తీసుకున్నా, ఎమ్మెల్యేకు తెలిపిన తరువాతనే అడుగు ముందుకు వేశానని, అధికారులు, పాలకవర్గ సభ్యుల సహకారంతో నాలుగేళ్ల కాలంలో వేగంగా బండ్లగూడను అభివృద్ధి చేశానని తెలిపారు. 90.శాతం మంచినీటి పైప్‌లైన్‌లు వేసి కనెక్షన్లు ఇచ్చామని, 95.శాతం అంతర్గత రోడ్లు వేశామని, 60.శాతం భూగర్భ డ్రైనేజి పనులు చేశామని, అవసరమైన ప్రతీ వార్డులో ఆధునిక ఓపెన్ జిమ్‌లు, పార్కులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీహాళ్ల నిర్మించామని వివరించారు. ఈ నాలుగేళ్లలో ప్రజలకు మేలే చేశానని, ఎక్కడా అవినీతికి పాల్పడలేదని, అభివృద్ధి మాత్రమే చేసి చూపించానని తెలిపారు. ఒకరిద్దరు కార్పోరేటర్ల దురాశ వలన ఇతర కార్పోరేటర్లు అంతా వారి మాయలో పడి అవిశ్వాసం వరకు వెళ్లారని, ఈ గండం నుంచి కూడా గట్టెక్కితీరుతామని మేయర్ ధీమా వ్యక్తం చేశారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ We, Riyazuddin Mohammed and Amtul Raheem Fareesa R/O HNO: 1-8-78, Rajendranagar, RR Dist-500030 has changed our minor Daughter's name from FirstName: TABASSUM RIYAZ FATIMA Surname: NIL to FirstName: TABASSUM RIYAZ Surname: FATIMA for all purpose

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

నిబ్ సం.13/ZCTO/CRZ/GHMC/2023-24 తేది: 14.02.2024

పనిస్వభావం : GHMC, చార్మినార్ జోన్‌లో అన్ని సర్కిల్స్‌కు రంజాన్ 2024 దృష్ట్యా 120 మైక్రాన్స్ LLDPE 35Lx45W, నలుపు పోలీథిన్ కవర్ల సేకరణ. అంచనా ధర (రూ.లక్షలలో) 8.71. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు/సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15.02.2024 మ.1.00గం. వద్ద. బిడ్స్ స్వీకరణకు చివరి తేది: 17.02.2024 మ.1.00గం. వద్ద. అధికారి పేరు, చిరునామా, సెల్ నం.: శ్రీ జి.హరి కిషోర్, ZCTO, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్ నం.9849906768. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. గమనిక: టెండర్ ప్రకటన తేదీ తరువాత 1% బయానా పొందపరిలెను.

DIPR.No.10476-PP/CL/Advt/1/2023-24 తేది: 14.02.2024 సం/-. ZCTO, CRZ, GHMC.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

నిబ్ సం. 41/EE-28/SBZ/GHMC/2023-24

పనిపేరు: నిర్వహణ పనులు ఇతరములు-1. అంచనా మొత్తం (రూ.లక్షలలో) : 36.00. బిడ్ దాఖలు ప్రారంభ/ ముగింపు తేదీలు, సమయం: 15.02.2024 మ.1.00గం. 22.02.2024 మ.1.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం. : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 9154796465. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ సం-28, GHMC.

DIPR.No.10444-PP/CL/Advt/1/2023-24 తేది: 14.02.2024

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI**
**O.S.No. 1569 OF 2022**

Between:
**KROVI NISHANTH PAVAN** ...PLAINTIFF
**AND**
**PALLA NAGARAJU** And others ...DEFENDANTS

To,
**D3 . R. BHAGYA LAKSHMI,** W/o.R. Prabhakar, aged about 51 years, Occ: Housewife,R/o.Plot No.55, Nagarjuna Nagar Colony, Kushaiguda, ECIL, Hyderabad.
**D4. R. SATISH,** S/o.R. Prabhakar, aged about 29 years, Occ: Business, R/o. Plot No.55, Nagarjuna Nagar Colony, Kushaiguda, ECIL, Hyderabad

**NOTICE**

Please take notice that the Plaintiff herein had filed the above suit for Specific Performance with O.S.No.1569 of 2022 against Defendants 1 and 2, in which you are impleaded as Defendant no.3 and 4. The same is posted to **05.03.2024** by the Hon'ble Court for your appearance.

Hence make it convenient to appear before the Hon'ble Court on **05.03.2024** at 10:30 A.M. either personally or through authorized person of law or otherwise the matter will be decided in due process of law. Hence this NOTICE,

**// BY ORDER OF THE COURT //**
**Sd/- J. GOVARDHAN REDDY**
**K. SNIGDHA,** Advocates,
#104, Monte Cristo Apartments, Vayupuri, Sainikpuri, Secunderabad - 94.

**IN THE COURT OF THE HON' BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD**
**I.A. No. 900 of 2022**
**IN**
**O.S.No.4915 of 2021**

**Between:**
Canara Bank, Ameerpet Branch, Hyderabad ...Plaintiff
And
New S.S. Servicing Center ....Defendant 2 to 5
To
**1.** Smt Reshma Sultana w/o Late Mohammed Sadiq Pasha, aged about 30 years, Occ: Household, R/o H.No.8-2-603, Road No.10, Banjara Hills, Circle-37, Near Masjid, Opp: TRS Party Office, Hyderabad-500034. PH NO: 9381893362.
**2.** Ms.Sunaiya Begum D/o Late Mohammed Sadiq Pasha, aged about 12 years, Occ: Student, R/o H.No.8-2-603, Road No.10, Banjara Hills, Circle-37, Near Masjid, Opp: TRS Party Office, Hyderabad- 500034.
**3.** Ms.Mahek Unnisa D/o Late Mohammed Sadiq Pasha, aged about 9 years, Occ: Student, R/o H.No.8-2-603, Road No.10, Banjara Hills, Circle-37, Near Masjid, Opp: TRS Party Office, Hyderabad- 500034.
**4.** Ms.Alina Begum D/o Late Mohammed Sadiq Pasha, aged about 6 years, Occ: Student, R/o H.No.8-2-603, Road No.10, Banjara Hills, Circle-37, Near Masjid, Opp: TRS Party Office, Hyderabad- 500034.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.4,94,485/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 29th February, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

**//By Order of the Court//**
**N. Venugopala Rao**
**Advocate**
1-2-234/2/1,Plot No:2/P
YSRL Colony, Kothapet, Hyd, 9849264568
C: 3039/140/334

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my client **Mukkanla Subhadra, W/o. P.Ramesh,** R/o.Narapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, has entered into Agreement of Sale with Bellapukonda Malla Reddy for purchase of the open plot No.1420 in Sy. No.744 admeasuring 200 Sq.yards situated at Korremula Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, and paid the substantial amount towards advance sale consideration.

All or any person having any claim of whatsoever nature in the said property by way of sale, exchange, lease, license, trust, lien, easement, inheritance, possession, attachment, mortgage, charge, gift, lis-pen-dens or otherwise is hereby requested to make the same known in writing with copies of all supporting documents to the undersigned the office address mentioned herein below within(seven) days from today failing which, it shall be presented that no such claim exists and even if such claim exists in law or otherwise, it shall be deemed that the claimants has/ have relinquished such claim and/or waived his/her/their rights to exercise such claim and such claim shall not be binding on my client and my client shall proceed with thetransaction.

**L. SATYANARAYANA**
**ADVOCATE**
H.No.3-143, Balajinagar, Ghatkesar, Medchal-Malkagiri Dist, Cell No.9848053162

**IN THE COURT OF THE HON'BLE FIRST ADDL. CHIEF JUDGE, C. C. C., SECUNDERABAD.**
**O.S. No. 104 OF 2023**

BETWEEN:
Smt. Mary Ann Kavanagh @Mary Ann Kavanagh Surya, and two others ......PETITIONERS
AND
1. Sri K. Narsimha
2. Dr. Janardhan Miriyala
3. All concerned. ....DEFENDANTS
To,
Defendants No.3.. ..... All concerned

Please take notice that the above named plaintiffs herein have filed the above suit against defendants for suit for declaration and perpetual injunction under Order-VII Rule 1 & 2 and read with Section 26 of C.P.C. and the same has been posted to 14-03-2024 for your appearance before the Hon'ble Court. Please appear on above-mentioned date before the Hon'ble Court at 10-30 A.M. along with counter if any. If you fail to make appearance the above O.S. will be decided exparte.

**(BY ORDER OF THE COURT)**
**POLICHETTI RAVI,**
**Advocate for the plaintiffs**
H.No. 7-2-208, 1st floor, Audaiah nagar, Gasmandi, Secunderabad-500003 (T.S.)
Mobile No. 9059739803 & 9848883437.

**IN THE COURT OF THE HON'BLE 25TH ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD.**
O.S.NO. 37 OF 2024.

Between :-
ChakravartulaVenkata Sridhar and others. ....Plaintiffs
And
All Concerned and another. ....Defendants.
To,
All Concerned.

Please take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as the legal heirs of late Sri. Chakravartula Gopala Krishna Ramanujam, and absolute owners of the suit schedule property basing on the will dated 08-12-2011 executed by Chakravartula Gopala Krishna Ramanujam, and the said case stands posted to 11-03-2024 If any person or persons have any objection or claims they may appear before the Hon'ble Court on 11-03-2024 at 10.30 am, either in person or through an Advocate failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the premises bearing H.No. 1-1-710/A an extent of 450.00 Sq. yards with a constructed area of 1100.00 Sq. feet in the Ground floor and an area of 600.00 Sq. feet in the First floor totaling to 1700.00 Sq. feet and situated at Gandhinagar, Hyderabad and bounded by :- NORTH :- H.No. 1-1-714/1. SOUTH :- Road. EAST :- Plot of Sri. B.Vijaya Devi. WEST :- H.No. 1-1-710.

( BY ORDER OF COURT)
Sd/ **A.MURALIDHAR REDDY**
ADVOCATE.
NO. 204, M.S.ARCADE, BESIDES CHERMAS, MALAKPET, HYDERABAD. 500 036.
Cell: 9948349969.

## రాచకొండ నూతన పోలీస్ కమిషనర్‌గా డాక్టర్ తరుణ్ జోషి బాధ్యతల స్వీకరణ



రాచకొండ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ తరుణ్ జోషి..

నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ స్థానం కల్పిస్తానని డాక్టర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ తరుణ్ జోషి మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. నేర నియంత్రణలో పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తామన్నారు.

## గోఖలేనగర్‌లో సిసి రోడ్డు పనులు : చేతన

ఉప్పల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ గోఖలేనగర్‌లో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్‌లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో రోడ్డు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నాగమణి, ఎఇ సాయికిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రాథోడ్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో గృహజ్యోతి పథకం దరఖాస్తుల స్వీకరణ

ఉప్పల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ తదితరులు ఉప్పల్ పరిధిలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చే పార్లమెర్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఈ నెల 17 నుండి అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు



ప్రారంభానికి సిద్ధమైన శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవస్థానం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఆర్‌సిఐరోడ్డులోని సామల పాపిరెడ్డి గార్డెన్స్ ఆవరణలో సరూర్ నగర్ మండల ప్రజా పరిషత్ పూర్వ అధ్యక్షుడు సామల రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ఈ నెల 17వ తేదీనుండి ప్రారంభం కానున్నాయి. అరుదైన కృష్ణ శిలలతో నిర్మించిన భవ్యమైన ఈ ఆలయంలో హంపీ పీఠాధిపతి పరమహంసపరివ్రాజకాచార్యులు శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతీ మహాస్వాముల మంగళశాసనములతో వచ్చే శనివారం నుండి ఈ నెల 19వ తేదీ సోమవారంవరకు ప్రతిష్టాపనోత్సవాలను తలపెట్టారు. పీఠాధిపతి కర కమలములచే జరిగే ఆంజనేయ స్వామి వి గ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుంది. 17న మహాగణపతి పూజతో ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభమవుతాయి. 18న హోమాలు,అభిషేకాలు,మండపపూజలు,19న సోమవారం ఉదయం 10.38 గంటలకు ఆభయాంజనేయస్వామి, గణపతి, శిఖర, నవగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట పూజలు జరుగుతాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరపనున్నారు. ఈ ప్రతిష్టాపనోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని రంగారెడ్డి కోరారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి : ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి



విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేస్తున్న ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని నోబుల్ విద్యా సంస్థల ఛైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నోబుల్ డిగ్రీ, పిజి కళాశాలలో టెక్స్ అకాడమి ద్వారా ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులైన విద్యార్థులకోసం ఆన్‌లైన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో కసప కృష్ణ, మోహన్, గిరీష్, అభయ్ శర్మలు ఎంపిక కావడంతో ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎం.భాస్కర్‌రావులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కోర్సులు, ప్లేస్‌మెంట్ అందించే డ్రైవ్‌లు విద్యార్థుల సాంకేతిక వికాసానికి తోడ్పడతాయన్నారు.కోర్సుల అనంతరం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా టెక్స్ అకాడమి గ్రూప్ ఆఫ్ కంపెనీలలో ప్రవేశాలు కల్పిస్తామని కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్‌దాస్ తెలిపారు. ఈ కార్యకమంలో ప్రొఫెసర్ డి.శారదజ్యోత్స్న, డి.అరవింద్, పులకేషి, ప్రమోద్, వెంకటేష్, సంధ్యారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో దిల్‌సుక్‌నగర్ నారాయణ డే విద్యార్థుల విజయదుంధుబి



విద్యార్థులను అభినందిస్తున్న రాధాకృష్ణ, అమరేందర్, రాజు తదితరులు

మలక్‌పేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: జెఇఇ మెయిన్స్‌లో పరీక్షా ఫలితాలలో దిల్‌సుక్‌నగర్ నారాయణ డే డివిజన్ విద్యార్థులు విజయదుంధుభి మ్రోగించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కేర్ డీన్ రాధాకృష్ణ, డీన్ అమరేందర్, డిజిఎం రాజులు పుష్పగుచ్ఛాలు అందజెసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలలో 99.95 శాతంతో షరీఫ్ ఫరాజ్ మొదటి ర్యాంకు, 99.94 శాతంతో చికుర్తి భువన్ 2వ ర్యాంకు సాధించారని, వీరితో మరో 32 మంది 99 శాతం సాధించారని తెలిపారు. అత్యుత్తమ అధ్యాపక బృందంతో అంకితభావంతో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తూ వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ జగదీష్, రమేష్, రవికుమార్, శేషుకుమార్, చంద్రభువన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కళ్యాణి, భూపాల్‌రెడ్డి, ఎజిఎం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



మల్లన్న స్వామి ఆలయంలో పూజలునిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి..

నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవికుమార్, బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, సి. వెంకన్న, రాము యాదవ్, మధుసూధన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో పని చేస్తున్న మున్సిపల్ కమీషనర్లు బదిలీ

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో పని చేస్తున్న మున్సిపల్ కమీషన్లు బదిలీ అయ్యారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా పని చేస్తున్న ఎ.వాణి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయాంజాల్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కమీషనర్‌గా పని చేస్తున్న బడుగు సుమన్‌రావు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ అయ్యారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కమీషనర్‌గా పని చేస్తున్న కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమన్‌గల్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు.

**కొత్త కమీషనర్లు వీరే...** అయితే మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు హైదరాబాద్ నగరంలోని మెహదీపట్నం సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌గా పని చేస్తున్న బి.చంద్రశేఖర్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్‌గా పని చేస్తున్న జి.రఘు, జల్‌పల్లి మున్సిపాలిటీకి నల్గొండ జిల్లాలోని నల్గొండ మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమీషనర్‌గా పని చేస్తున్న సయ్యద్ ముసాబ్ అహ్మద్ బదిలీపై అయ్యారు. అయితే వీరు బాధ్యతలు తీసుకోవాల్సి ఉంది.

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: గడ్డి అన్నారం డివిజన్ దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబాదేవాలయం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సరస్వతీ మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వసంత పంచమి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు దేవాలయం ఛైర్మన్ గుండ మల్లయ్య గుప్త తెలిపారు. వసంత పంచమి సందర్భంగా సాయిబాబా సన్నిధిలో శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు పాల్గొని అక్షరాభ్యాసం చేశారు.

## బడంగ్‌పేట్ లార్డ్స్‌లో ఘనంగా వసంత పంచమి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ లార్డ్స్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లార్డ్స్ సంస్థల వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి సరస్వతీ పూజలు చేసి చిన్నారులచే అక్షరాలను దిద్దించి అక్షరాభ్యాసాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఆపల్ రామిడి సంతోష్, డీన్ సతీష్, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణేష్‌నగర్‌లో రోడ్డు పనుల పరిశీలన : మేయర్ చిగిరింత పారిజాత

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వడివిజన్ గణేష్‌కాలనీలో జరుగుతున్న సిసిరోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రోడ్డు నిర్మాణాన్ని నాణ్యంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బండారి మనోహర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డినగర్‌లో నూతనంగా వినీత్ వెండి ఆభరణాల షోరూం ప్రారంభం



వెండి ఆభరణాల షోరూంను ప్రారంభిస్తున్న సినీ నటి నేహాశెట్టి

వనస్థలిపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బి.ఎన్.రెడ్డినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వినీత్ వెండి ఆభరణాల షోరూంను సినీ నటి డి.జె.టిల్లు ఫేమ్ నేహాశెట్టి బుధవారం ప్రారంభించారు. అనంతరం షోరూమ్‌లో తిరిగి సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మూల వినీత్‌రెడ్డి, మూల వెంకటేశ్వరరెడ్డి లు మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాల వెండి ఆభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వరరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్నగౌడ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందరెడ్డి, నల్ల రఘుమారెడ్డి, అశోక్‌రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

హయత్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: ఈనెల 15న ఉదయం 9 గంటల నుంచి 3గంటల వరకు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని జడ్పీహెచ్ఎస్‌లో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. వైద్య శిబిరంలో కంటి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లు అందిస్తారని, అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు కూడా నిర్వహిస్తారని తెలిపారు. వాటితో పాటు దంత పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు కూడా నిర్వహిస్తారని వివరించారు. వినికిడి సమస్యలు ఉన్న వారికి సైతం పరీక్షలు చేస్తారని, క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహిస్తారని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపాలిటీ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ ప్రతినిధులు సూచించారు.

## కార్పొరేషన్‌లో సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలి: మేయర్, డిప్యూటీ మేయర్



ప్రసంగిస్తున్న మేయర్ పారిజాత: పక్కన ఇబ్రాం శేఖర్, యాదగిరి తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో సంపూర్ణ పారిశుధ్యానికి అందరూ సహకరించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం దావూద్‌ఖాన్‌గూడలోని బడంగ్‌పేట్‌కార్పొరేషన్ భవనంలో ఐటిసి-మారి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వావ్ ప్రాజెక్ట్‌లో భాగంగా పారిశుధ్య అధికారులు, జవాన్లు, సిబ్బంది, చెత్త సేకరణ ఆటో డ్రైవర్లకు పారిశుధ్య నిర్వహణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ పారిశుధ్యంలో బడంగ్‌పేట్‌కు గతంలోనే అవార్డులు వచ్చాయని, పారిశుధ్యాన్ని కాపాడి స్వచ్ఛ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తలు వేరు చేసి ఇవ్వడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ దేవేందర్, వావ్ ప్రాజెక్ట్ మేనేజర్ సుధా, ప్రాజెక్ట్ బృంద సభ్యులు కె.బాలకృష్ణ, శివకృష్ణ, ఐశ్వర్య, కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్లు, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పరిష్కారం



మురుగు నీటిని తొలగింపజేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని బాబానగర్ హనుమాన్‌నగర్ సరిహద్దులో నెల కొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని కార్పొరేటర్ సాయిజన్ శాంతిశేఖర్ పేర్కొన్నారు. సరిహద్దులో నెలకొన్న డ్రైనేజీ సమస్య దృష్ట్యా స్థానికుల ఫిర్యాదుతో కార్పొరేటర్ సిబ్బందితో కలిసి బకెట్ క్లీనింగ్‌ను ఏర్పాటు చేయించి డ్రైనేజీ పైపుల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మ్యాన్‌హోల్ టూ మ్యాన్‌హోల్ పూడికను తొలగించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శాయిజన్ శేఖర్, బాలమని, సుజాతనాయక్, కామేశ్వరి, సుజాత, సంతోష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మీర్‌పేట్ ద్వారకామాయి సాయిబాబా పీఠాన్ని సందర్శించనున్న గవర్నర్ తమిళిసై

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ శుక్రవారం మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని ద్వారకామాయి సాయిబాబా పీఠాన్ని సందర్శించనున్నారు. ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి, దత్త సిద్ధాంత ఆదికర్త పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ రచించిన రహస్య తత్వార్థబోధలు, శ్రీ ఆదిత్యహృదయం అనే పుస్తకాలను ఆమె ఆవిష్కరిస్తారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు పీఠానికి విచ్చేసే గవర్నర్‌కు పూర్ణకుంభ స్వాగతం అనంతరం ఆమె బాబాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎమెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఐఎస్ అధికారిణి జానకి ఆర్ కొండపి తదితర ప్రముఖులు పాల్గొంటారు.

## బిటి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన : కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి



బిటి రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ బి బ్లాక్స్‌లో నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డును కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. డివిజన్‌లో అవసరమైన చోట నూతన రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీవోగా యు.శ్రీవాణి

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా యు.శ్రీవాణి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎన్నికల బదిలీలో భాగంగా అబ్దుల్లాపూర్మెట్‌లో విధులు నిర్వహించిన ఎంపీడీవో మమతాబాయిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీ చేయగా, భువనగిరి భద్రాద్రి జిల్లాలో ఎంపీడీవో విధులు నిర్వహించిన యు.శ్రీవాణి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు.

## సమాజానికి తమ వంతు సేవలు : రవికుమార్



వధూవరులను ఆశీర్వదిస్తున్న రవికుమార్, శ్రీనివాస్‌గుప్త, రాధధీరజ్‌రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: సమాజానికి తమవంతు సేవలు అందించడం అభినందనీయమని జగిని ఫర్నిచర్ మార్కెటింగ్ శాఖ అడిషనల్ డెరైక్టర్ రవికుమార్, ఆర్‌కెపురం డివిజన్ కార్పొరేటర్ రాధధీరజ్‌రెడ్డి అన్నారు. బుధవారం మలక్‌పేట్‌లోని ఫిన్ బదిరుల పాఠశాల అవరణలో దివ్యాంగులైన మహాలక్ష్మి, శివకుమార్ జంటకు జగిని ఫర్నిచర్ నిర్వాహకులు జగిని శ్రీనివాస్ గుప్త అద్వర్యంలో ఆదర్శ వివాహం జరిపించారు. అనంతరం శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నిరుపేదల తనవంతు సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగుల జంటకు పుస్తె మెట్టెలు, పట్టు వస్త్రాలను అందించి వివాహం జరిపించామన్నారు. ఇప్పటివరకు 40 జంటలకు వివాహాలను జరిపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కెపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, ఎడవెల్లి బాలరాజు గుప్తా, పెద్ది శ్రీనివాస్‌గుప్తా, జగిని విజయ్‌గుప్తా, వూర రమేష్‌గుప్తా, నాంపల్లి శ్రీనివాస్‌గుప్తా, పద్మ నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ చౌరస్తాలో రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు వేడుకలు



ఉప్పల్ చౌరస్తాలో జరిగిన రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న డిప్యూటి కమిషనర్ కె.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ జావేద్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : జాతీయ రహదారి భద్రతా మాసం సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాస ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాచకొండ కమిషనరేట్ డిప్యూటి కమిషనర్ కె.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ ఎన్.ఎన్.జావేద్, వాల్యూమ్ అర్గనైజేషన్ ఎండి.అర్జున్ రుమల్లా, డైరెక్టర్ నరంద్ర, సేఫ్టీ హెడ్ అనీష్‌కుమార్, కోఆర్డినేటర్ సుజాత, డా.వసుద, ట్రాఫిక్ మార్షల్స్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ కె.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ ఎన్.ఎన్.జావేద్‌లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వద్దని, కారులో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపించవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు టిటిఐ, రాచకొండ బృందం ఎన్ఇడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. నిబంధనలు పాటించని వారికి అవగాహన కల్పిస్తామని, అదే కేసులు పునరావృత్తం అయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గత జనవరి 15 నుంచి నేటి వరకు రోడ్డు భద్రతా మాసఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, విద్యా సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: ఆర్‌కెపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని దేవాలయం ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు పురోహితులు అక్షరాభ్యాసం చేయించారు. జ్ఞాన సరస్వతి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చారు.

## హనుమాన్ దేవాలయంలో అక్షరాభ్యాసాలు



పూజలు నిర్వహిస్తున్న దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి దంపతులు

సైదాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: వసంతపంచమిని పురస్కరించుకుని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలోని శ్రీ సరస్వతి అమ్మవారి అలయంలో విశేష అభిషేకములు, సామూహిక అక్షరాభ్యాసాలు, అన్నప్రాసలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు, దేవాలయ కార్యనిర్వాణాధికారి శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు తరలిన బడంగ్‌పేట్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరం నవరంగ్‌పురాలోనున్న గుజరాత్ యూనివర్సిటీలో ఈ నెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగనున్న 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్స్ అథ్లెటిక్స్ మీట్-2024 పోటీలకు ఎంపికైన బడంగ్‌పేట్ జడ్పీహెచ్‌కు చెందిన పదవ తరగతి విదా ్యర్థులు లస్కర్ నవీన్ కుమార్, కేతావత్ ధనలక్ష్మిలు బయలు దేరి వెళ్ళారు. ఈ నేపథ్యంలో వారికి అవసరమైన స్పోర్ట్ కిట్‌లను బడంగ్‌పేట్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దాతలు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అరు ్జన్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి రాణిస్తా రని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సాయి ఆలయంలో వసంత పంచమి వేడుకలు



వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ ధర్మపురికాలనీలోని సాయిబాబా ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయంలో ప్రతి ఏటా సరస్వతిదేవి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజ, గణపతి, సరస్వతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మధుకర్‌రెడ్డి, వేణుగోపాల్, మాణిక్‌ప్రభు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామరావు, ప్రకాశం, పద్మ, స్రవంతి, విజయ లక్ష్మి, భవానీ, లలిత, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



బి.యన్.రెడ్డినగర్ డివిజన్ హరిహరపురంలోని శ్రీ త్రిశక్తి ఆలయ వార్షికోత్స వ వేడుకలలో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కవిత దంపతులు హాజరై పూజా కార్య క్రమాలను నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ నారాయణరెడ్డి, రవీందర్‌కుమార్, కాలనీ గౌరవాధ్య క్షులు శంకరయ్యగౌడ్, మురళీకృష్ణ, రంగనాథం తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, వనస్థలిపురం,)